# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE

REACHING NATIONS

*India's National Spiritual Newspaper*

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXVIII | SEPTEMBER 2023 | NO. 10


**పరిశుద్ధ గ్రంథము**
**దయతో ఈ వాక్యభాగమును**
**కంఠస్థము చేయండి**
**దేవుని స్తుతించుడి!**

కీర్తనలు 101 : 1-8

1. నేను కృపనుగూర్చియు న్యాయమును-గూర్చియు పాడెదను యెహోవా, నిన్ను కీర్తించెదను.
2. నిర్దోషమార్గమున వివేకముతో ప్రవర్తించెదను. నీవు ఎప్పుడు నాయొద్దకు వచ్చెదవు? నా యింట యథార్థహృదయముతో నడుచు-కొందును
3. నా కన్నులయెదుట నేను ఏ దుష్కార్యమును ఉంచుకొనను భక్తిమార్గము తొలగినవారి క్రియలు నాకు అసహ్యములు అవి నాకు అంటనియ్యను.
4. మూర్ఖచిత్తుడు నా యొద్దనుండి తొలగి-పోవలెను దౌష్ట్యమును నేనను-సరింపను.
5. తమ పొరుగువారిని చాటున దూషించువారిని నేను సంహరించెదను అహంకార దృష్టిగల-వారిని గర్వించిన హృదయము గలవారిని నేను సహింపను.
6. నాయొద్ద నివసించునట్లు దేశములో నమ్మకస్థులైన వారిని నేను కనిపెట్టుచున్నాను నిర్దోషమార్గమందు నడచువారు నాకు పరిచారకులగుదురు.
7. మోసము చేయువాడు నా యింట నివసింపరాదు అబద్ధములాడువాడు నా కన్నులయెదుట నిలువడు.
8. యెహోవా పట్టణములోనుండి పాపము చేయువారినందరిని నిర్మూలము చేయుటకై దేశమందలి భక్తిహీనులందరిని ప్రతి ఉదయమున నేను సంహరించెదను.



# భయపడకుము!

FEAR NOT! - యెషయా 41 : 10

## మీ విశ్వాసమును విడుదలచేయు వర్తమానము! శ్రద్ధతో చదువుము!!

పాస్టర్. శ్యామ్ సెల్వ రాజ్

కొంతమంది ఈ విధముగా చెప్పుచుంటారు, వివరించలేని సమస్యలను ఎదుర్కొనుటకే నేను ప్రతి ఉదయము లేస్తు ఉంటాను. అవేవనగా- శారీరక భావోద్వేగ మరియు కుటుంబ సమస్యలు. అనేకులు ఇబ్బంది వెంట ఇబ్బంది చేత పీడింపబడుచు చింతించుదురు. తరచుగా వారు చెప్పునదేమనగా, వీటినన్నిటిని పరిష్కరించుటలో నాకు చాలా ఇబ్బందిగా ఉన్నది. నా సమస్యలు నన్ను ఓడించడానికి కొండవలె ఎక్కువగుచున్నాయి ! ఈ సమస్యల విషయమై పోరాటము చేయుటకు నాకు ఎంతమాత్రము బలములేదు. నేను దానిని ఎప్పటికీ ఎలా చేస్తాను? ఇది ఈ రోజు మీ అనుభవమైయుండవచ్చును!

ప్రతిదినము తీవ్రమైన ఇబ్బంది పరిస్థితులద్వారా వెళ్లు పరిశుద్ధుల నుండి మా పరిచర్య అనేక ఉత్తరములను స్వీకరిస్తుంది. కొన్ని దినముల ముందట, ఈ ఉత్తరములలో కొన్నింటిని చదువుట ద్వారా నేను దాదాపు సగము దినమును గడిపాను.

ఒక దైవభక్తిగల స్త్రీ ఈ విధముగా తెలియజేసినది. నేను 35 సంవత్సరముల క్రిందట వివాహము చేసుకున్నాను మరియు ప్రస్తుతము నేను అమ్మమ్మను. అయితే ప్రస్తుతము నా కుటుంబము నా భర్తచేత నాశనము చేయబడినది.

తరువాయి భాగము 3వ పేజిలో




ప్రతిధ్వనించు పిలుపు

**క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!**

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలసి ప్రార్థించు అవకాశమును !

5 నిమిషముల వర్తమానము మరియు ప్రార్థన!!

ఇంగ్లీషు, హిందీ, తమిళ్ మరియు తెలుగు

ప్రతి దినము- ఉదయము 5 గంటలకు.

తమిళ్ ఆదివారపు కార్యక్రమము- ఉదయము 8 : 30 నిమిషములకు.

# ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

REACHING NATIONS

## from your dearly beloved brother...





**వారిలో ఒంటరియైనవాడు వేయిమందియగును ఎన్నికలేనివాడు బలమైన జనమగును యెహోవానగు నేను తగినకాలమున ఈ కార్యమును త్వరపెట్టుదును.**

**- యెషయా 60 : 22.**

### మా మిషన్ విధానము

**ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.**


**CHIEF EDITOR**

Pastor Alex Samson Sam, B.Th., M.Div.

**ADMINISTRATION**

Bro. N. Prakasam, M.A., General Manager
Dr. Rabinder Boaz, M.S.
Bro. K. Puratchivendan

**EDITORIAL BOARD**

Sis. Jesy Veena Sam
Sis. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Dr. A. Richard Samuel, M.A., Ph.D.
Rev. Dr. K.R. Rajasekaran

**EDITOR, PUBLISHER & PRINTER**

Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 95661 31858

**E.mail ID**

sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in

**WEBSITES**

www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com

**YOUTUBE CHANNEL**

Echo of His Call


ప్రభువునందు ప్రియులారా,

మేము మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు నామములో మీకు శుభములు తెలియజేయుచున్నాము!

మీరందరు క్షేమముగా ఉన్నారని మేము విశ్వసించుచున్నాము. మేము మీ కొరకు ప్రతిదినము ప్రార్థనచేయుదుము. దేవుడు మీకు తోడైయున్నందున, ధైర్యముగా ఉండుము.

మా పరిచర్యతో సంబందించి మేము ఇటీవల చేసిన మా ప్రయాణములలో ప్రభువు బలమైన హస్తము మమ్ములను నడిపించుచున్నది మరియు మా అన్ని ప్రయత్నములు మరియు కార్యములలో కూడ నడిపించుచున్నది. నిద్రపోకుండ ప్రభువైన యేసుక్రీస్తు మాతో రాత్రింబగళ్లు తోడుగా ఉండెను, పరలోకపు తండ్రి మిమ్ములను కూడ సమృద్ధిగా ఆశీర్వదించునుగాక.

మా పరిచర్యలో అనేకమంది దైవసేవకులు ఉన్నారు, మరియు వారి కుటుంబములలో అనేకులు రోగులైయున్నారు. వారు సంపూర్ణముగా వారి భాద్యతలను నెరవేర్చకుండ ఇది వారిని ఆటంకపరచుచున్నది. ఈ విషయములో నిజమైన మీ ప్రార్థనలను మేము కోరుకొనుచున్నాము. ఇది అత్యావసరమైనది మరియు ప్రాముఖ్యమైనది.

ప్రతి నెల ఎంతో ప్రయాసతో మేము మీకు పంపించు ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను మీలో అనేకులు పొందుకొనుటలేదు అను బాధకరమైన సమాచారము మా దృష్టికి వచ్చినది.

ఏమి జరుగుచున్నదో కనుగొనుటకు మేము మా శక్తికొలది పనిచేస్తాము, మా మాసపత్రికయొక్క అనేక కాపీలు క్రింద తెలుపబడిన పలువిధములైన కారణములచేత మాకు తిరిగి వచ్చాయి, అవేవనగా తలుపు మూసివేయబడినది, ఇల్లు మార్చబడినది, సమయము మీరినది మరియు తిరస్కరించబడినది. తరువాత మేము కనుగొనినదేమనగా ఈ కారణములలో కొన్ని సరియైనవికావు. ప్రియమైన చదువరులారా, మీరు మాకు ఎంతో ప్రియులు కావున మేము ఎంతమాత్రమును మీతో సహవాసమును పోగొట్టుకొనుటకు ఇష్టపడటములేదు! కాబట్టి మీరు లేక మీ స్నేహితులు మా మాసపత్రికయైన ప్రతిధ్వనించు పిలుపును ప్రత్యేకమైన తేదీలలో పొందుకొనకపోయినట్లయితే, దయచేసి మాకు ఉత్తరములు, ఈ-మెయిల్స్, వాట్సాప్, యస్ యమ్ యస్ లేక టెలిఫోన్ కాల్స్ ద్వారానైనా తెలియజేయండి. మీ చిరునామా మారినట్లయితే, దయచేసి మీ పాత మరియు నూతన చిరునామాలను మాకు తెలియజేయండి, అప్పుడు మేము మీకు ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికలను క్రమముగా పంపించగలము. అంతేకాకుండ దయచేసి మీ ఈ-మెయిల్ చిరునామాలను మాకు పంపించండి, దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక!

మేము క్రమముగా ప్రతిధ్వనించు పిలుపు అను మా మాసపత్రికను ఉత్తరము మరియు ఈ -మెయిల్ ద్వారా 16 భాషలలో క్రింది తేదిలలో పంపుదుము. మా సహకారుల కష్టము ద్వారా మేము దీనిని పంపుదుము.

| | |
|---|---|
| 1. తమిళము | గడచిన నెల యొక్క 28వ తేది |
| 2. ఆంగ్లము | ప్రతినెల 2వ తేది. |
| 3. సిన్హ లా | ప్రతినెల 2వ తేది. |
| 4. ఆఫ్రికన్స్ | ప్రతినెల 4వ తేది. |
| 5. మళయాళమ్ | ప్రతినెల 4వ తేది |
| 6. తెలుగు | ప్రతినెల 6వ తేది |
| 7. హిందీ | ప్రతినెల 9వ తేది |
| 8. కన్నడ | ప్రతినెల 10వ తేది. |

Our Ministries: ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) ☼ BIBLECOR - Postal Courses (3 languages) ☼ Media Ministry ☼ Online Courses ☼ Theological Correspondence Courses (2 languages) ☼ Church Planting ☼ Nehemiah Bible Colleges ☼ Gospel Printing Press ☼ Great Commission Partners ☼ St. Paul's Matriculation School ☼ Crusades ☼ Community Development

| | |
|---|---|
| 09. మరాఠి | ప్రతినెల 12వ తేది |
| 10. అస్సామెసె | ప్రతినెల 12వ తేది |
| 11. బెంగాలి | ప్రతినెల 14వ తేది |
| 12. ఉర్దు | ప్రతినెల 14వ తేది |
| 13. నేపాలి | ప్రతినెల 16వ తేది |
| 14. గుజరాతి | ప్రతినెల 16వ తేది |
| 15. ఒడియా | ప్రతినెల 18వ తేది |
| 16. పంజాబి | ప్రతినెల 20వ తేదిన |

మేము ఈ వార్త పత్రికలను మా వెబ్‌సైట్‌నందు www.echoofhiscall.org ఆ ప్రత్యేక దినములలో అప్‌లోడ్ కూడ చేస్తాము. కాబట్టి దయచేసి ఈ అవకాశమును కూడ సద్వినియోగము చేసుకొనుము. ఈ వార్త పత్రిక మీరు పొందుకోవడానికి 75 మంది పనివారు కష్టపడి పనిచేస్తు సహాయము చేయుచున్నారు. ప్రతిధ్వనించుపిలుపు కొరకు వర్తమానములను మొదట ఇంగ్లీషులో వ్రాస్తారు తరువాత మిగిలిన 15 భాషలలోనికి వాటికి సంబంధించిన ఉపసంపాదకులచేత అనువాదము చేయబడతాయి మరియు టైప్ చేయబడి ప్రతిధ్వనించుపిలుపు యొక్క మాదిరి ప్రకారముగా సంఖ్యలు వేయబడి సిద్ధముచేయబడుతుంది.



మా ముద్రణాయంత్ర సహాయముతో సంఖ్యలు వేయబడిన వార్త పత్రికలు ముద్రించబడి, చేతులతో మడవబడి, ప్రాంత మరియు రాష్ట్ర ప్రకారముగా ప్రత్యేకించబడి, కట్టలుగా కట్టబడి, వాహనములలో లోడ్ చేయబడి తగిన దినములలో పోస్టల్ నిబంధనల ప్రకారముగా పోస్టల్ పనివారి చేతులకు అందించ బడతాయి. ఈ పరిచర్యలో పాలుపొందుచున్న 75 మంది పనివారిని గురించి ఆలోచించుము! ప్రపంచవ్యాప్తముగా ఉన్న అనేకమంది ప్రజల జీవితములను భాష, సంస్కృతి మరియు దేశము అను బేధము లేకుండ ఈ వార్తపత్రిక తాకుచు ఉండగా, సాతాను మా పనివారిమీద మనస్సు పెట్టాడు మరియు ఆత్మ సంబంధమైన యుద్ధమును వారు ఎదుర్కొనునట్లు చేయుచున్నాడు. మీరు వారికొరకు ప్రార్థనచేయుదురా?

ఈ పరిచర్యలో ఏదో ఒక విధముగా పాలిభాగస్థులు అగుటకు మార్గమును కనుగొను విషయమై మీ హృదయములో ఆలోచించండి.

మా కొరకు ప్రార్థించుటకు మేము ప్రార్థన భాగస్వాములను కావలసియున్నాము మరియు ఈ వార్తపత్రికను వారి భాషలలో చదివి ప్రతినెల ఈ వార్త పత్రికలను అభివృద్ధి చేయుటకు మాకు సలహాలు మరియు ఆలోచనలను తెలియజేయు గౌరవప్రదమైన కో-ఆర్డినేటర్లను కూడ అక్కఱగా కలిగియున్నాము. మేము ఈ ప్రచురణ పరిచర్యను ఇంకా ప్రభావవంతముగా చేయుటకు కోరుకొనుచున్నాము.

మేము మీ సమాధానము కొరకై ఎంతో ఆసక్తితో ఎదురుచూచుచున్నాము మరియు మా సంపాదకీయ పేజిని ఎంతో ఓపికగా చదువుచున్నందుకై మీకు మరొకసారి వందనములు తెలియజేయుచున్నాము.

దేవుని సమాధానము మీతో ఉండునుగాక! ఆమేన్.

**క్రీస్తుయేసునందు మీ సేవకులు,**

**పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు అలెక్స్ శ్యాంసన్ శ్యామ్**

**(+91) 98412 71858 / 98410 71858,**
**E.mail : samselvaraj333@gmail.com**

1వ పేజి తరువాయి భాగము

అతను అభిషేకించబడిన దైవజనుడు మరియు ప్రభువుచేత తరచుగా ఉపయోగించబడినవాడు. అతనిలో ఉన్నటువంటి ఆసక్తి వెళ్లిపోయినది. దయచేసి అతని కొరకు మరియు నా కుటుంబము కొరకు ప్రార్థించుము. అతడు నా పట్ల ఎటువంటి ప్రేమను కలిగియుండలేదు, మరియు నేను ఎంతగానో అసంతృప్తిగా ఉన్నాను.

ఈ స్త్రీయొక్క జీవితమును పల్లపు చీకటి ఆవరించియున్నది. అయినప్పటికి ఆమె ఇంకను అతనిని ప్రేమించుచున్నది మరియు అతడు అతని చెడు అలవాట్లనుండి బయటకు రావాలని మరియు దేవుడు అంగీకరించే విధముగా జీవించాలని కోరుకొనుచున్నది. అయితే ఆమె తన బావోద్వేగముల విషయములన్నిటిలో నీరసించి రోగముతో కూడిన స్త్రీగా మారిపోయినది. ఆమె తరచుగా ఈ విధముగా ఆశ్చర్యపడుచున్నది, ఓ, దేవా, ఇది దాదాపు నన్ను నాశనము చేయుచున్నది. ఈ బాధలను ఎంతమాత్రము నేను భరిస్తానని అనుకొనడము లేదు. ఏ విధముగా నేను ముందుకు వెళ్లగలను?

మరొక స్త్రీ ఈ విధముగా తెలియజేసినది: నేను భయంకరమైన పేగు సంబంధిత సమస్యతో ఏడు సంవత్సరములకు పైన జీవించాను. నా భర్త కూడ అనారోగ్యముతో ఉన్నాడు. మేము పనికిమాలిన విషయాలకొరకు ధనమును ఖర్చు చేయకపోయి నప్పటికి మా ఆర్థిక పరిస్థితులు చాలా ఇబ్బందిగా ఉన్నాయి. మరియు ప్రస్తుతము 89 సంవత్సరముల వయస్సులో ఉన్న నా తండ్రి క్యాన్సర్‌తో బాధపడు-చున్నాడు. మా కొరకు ప్రార్థించుమని మేము మిమ్ములను కోరుకొనుచున్నాము.

ప్రతిరోజు ఈ స్త్రీ బాధపడుచున్న తండ్రిని, అనారోగ్యముతో ఉన్న భర్తను, అత్యధికమైన శారీరక నొప్పిని మరియు ఆర్థికపరమైన పీడకలలను ఎదుర్కోవాలి. ప్రభువా, ఈ శత్రువులు నా శక్తికి మించినవిగా ఉన్నాయి. బలహీన మరియు నిస్సహాయ స్థితిలో ఉన్న నేను ఏవిధముగా వీటిని సహించడము? మేము వీటిని ఏ విధముగా ఎదుర్కోవాలి? అని ఎన్ని సార్లు కేకలు వేసి ఉంటుందో అని నేను ఆశ్చర్యపోవుదును.

ఒక పాస్టర్‌గారు ఈ విధముగా వ్రాశాడు: జూలై నెలలో పౌరుష గ్రంథి పూర్తిగా క్యాన్యర్‌తో నిండి ఉన్న కారణముచేత రాడికల్ సర్జరీ ద్వారా నేను వెళ్లాను. డాక్టర్లు దాని చుట్టు ఉన్న కణజాలాలను తీసివేసి జీవితమును కష్టతరము చేశారు. ప్రస్తుతము నేను మధుమేహవ్యాధిని మరియు కడుపు పూతను కూడ కలిగియున్నాను. మీరు నా కొరకు దయచేసి ప్రార్థన చేస్తారా?

ప్రతి దినము ఈ మనుష్యుడు ఎంతటి గొప్ప శత్రువులను ఎదుర్కోవాలి! అతని క్యాన్సర్‌నందు కొంత నిలిచియుంటుంది అనే భయముతో అతడు నివసించు-చున్నాడు మరియు అతడు మధుమేహవ్యాధి మరియు కడుపు పూత వ్యాధితో పోరాడాలి. దీనిని ఎదుర్కొనుచు నేను ఏ విధముగా ముందుకు వెళ్లగలను? నేను దానిని ఎప్పటికీ ఎలా చేస్తాను? అని ఎన్ని సార్లు అడిగి ఉంటాడని నేను ఆశ్చర్యపోదును.

ప్రభువునందు వయస్సులో పెద్దవారైన ఒక సహోదరి ఈ విధముగా వ్రాసినది: నేను మార్చినెలలో 81వ సంవత్సరములోనికి అడుగుపెడతాను, మరియు నేను కీళ్లనొప్పులను, మధుమేహవ్యాధిని కలిగియున్నాను. నా వెనుక భాగము మరియు కాళ్లు బలహీనముగా ఉన్నాయి. నేను అతి కష్టముమీద నడుస్తున్నాను. ఏలయనగా, నేను ఒంటరిగా జీవిస్తున్నాను. నా ఇంటిపనిని నేనే చేసుకోవాలి. నా దగ్గర విస్తారమైన ధనము లేదు లేక బంధువులు ఎవరు లేరు. దయచేసి నాకొరకు ప్రార్థించుము.

నేను ఈ నొప్పిని చూస్తున్నాను- బాధలో ఉన్న ఈ స్త్రీ ప్రతి ఉదయము పడకనుండి లేవడానికి కష్టపడాలి, భోజనము చేసుకోవడానికి కష్టపడాలి,

తన ఇంటిని శుభ్రముగా ఉంచుకొని కాపాడుకొను విషయములో ప్రయాసపడుచున్నది-ఎవరి సహాయము లేకుండ తానొక్కటే సమస్తమును చేసుకొనుచున్నది. నేను ఏ విధముగా మరొక రోజును గడుపుదును? నేను ఉదయకాలపు వేళలలో పడక నుండి లేవలేని పరిస్థితులలో నాకు ఏమి సంభవిస్తుంది? అని ఆమె ఖచ్చితముగా ఆ సమయములో ఆశ్చర్యపోవును.

మరొక ప్రియమైన సహోదరి ఈ విధముగా వ్రాసినది. నా భర్త ఆహార నాళములో మరణాంతక క్యాన్సర్ ఉన్నట్లు ఇప్పుడే నేను అతనినుండి విన్నాను. అతడు భక్తికలిగిన భర్త మరియు 14 సంవత్సరముల కుమారుడికి ఒక చక్కని తండ్రి. నేను బలవంతురాలిగా నిలుచునట్లు మరియు దీని ద్వారా నా విశ్వాసము పెరుగునట్లు ప్రార్థించుము.

మాకు వ్రాసిన అనేకమంది ఇతరులవలె, ఈ పేద స్త్రీ, ప్రతిరోజు తన గొప్ప సమస్యను ఎదుర్కొనుటకు కావాలసిన బలముకొరకు మొఱ్ఱపెట్టుచున్నది.

నా జీవితములో ఇటువంటి ఇబ్బందులు, బాధలు మరియు నొప్పి క్రైస్తవుల మధ్యలో ఎప్పుడును వినలేదు- వివాహ ఇబ్బందులు, ఆర్థిక సమస్యలు, శారీరక శ్రమలు, ముగింపులేని దు:ఖము. దీని విషయములో నేను ఏమి చేయుదును? అని ప్రజలు అడుగుచున్నారు. ఈ వ్యతిరేక పరిస్థితులన్నియు నాకు అతికష్టముగా ఉన్నాయి. నేను బలహీనుడనుగాను, నిస్సహాయ-స్థితిలోను, వాటి విషయములో ఏమియు చేయలేని సామర్థ్యములేని వ్యక్తిగాను ఉన్నాను. ప్రభువా, వీటినుండి ఏ విధముగా బయటికి ఎప్పటికిని వస్తాను? అని అడుగుచున్నారు.

సత్యమేమిటనగా, వీటిలో ఏదియు దేవునికి ఆశ్చర్యము కలిగించేదిగా లేదు. ఆయన మానవజాతికి సంభవించు ప్రతి భయంకర పరిస్థితిని ముందుగానే చూశాడు, నేడు మనము ఎదుర్కొను ప్రతి సంక్షోభము మరియు సమస్యను కూడ ఆయన ఎరిగినవాడు. వాటినన్నిటిని మనము ఏ విధముగా ఎదుర్కోవాలో ఆయన మనకు చూపునని బైబిల్ సెలవిచ్చుచున్నది.

ప్రభువు మోషేతో నిరీక్షణను కలిగించు రెండు మాటలను మాట్లాడాడు అవి మనకొరకు కూడ నేడు ఉద్దేశించబడ్డాయి. ఆయన సూచించిన ప్రకారము, మనము చేసినట్లయితే, మనము మన శ్రమలలో నుండి బయటకి రావడము మాత్రమే కాదు ప్రభువు మనకు చేసిన వాగ్దానములను నెరవేర్చడములో నమ్మదగినవాడని కనుగొందుము.

## 1. మన శత్రువులలో దేనిని గురించి భయపడవద్దని దేవుడు మనకు ఆజ్ఞాపించుచున్నాడు.

వారికి భయపడకుము.... ద్వితియోప..... 7:18. ఇశ్రాయేలీయులకు, వారు అను మాట భారీగా, విస్తారమైన ఆయుధములు ధరించిన అన్యజనులను సూచిస్తుంది. వీరిని వాగ్దాన దేశములో ఇశ్రాయేలీయులు ఎదుర్కొన్నారు. నేడు వారు అను మాట ప్రతి సమస్య, ఇబ్బంది మరియు మన జీవితములో మనము ఎదుర్కొను అత్యధిక కష్టమును సూచిస్తుంది.

మనము ఎందుకు భయపడకూడదు, మీరు అడగండి? దేవుడు చెప్పాడు కాబట్టి! మరొక వివరణ మనకు అవసరము లేదు. దేవుడు సర్వశక్తిమంతుడు, సర్వసమృద్ధిగలవాడు-మనము ఎదుర్కొను సాతాను దుర్గములను ఆయన ఎరిగినవాడు. ఆయన ప్రతి ఉరిని, శ్రమను మరియు మనమీద ఎప్పుడును పడద్రోయ-బడుటకు సిద్ధముగా ఉన్న శోధనను ఆయన ఎరుగును. వారికి లేక వాటికి భయపడవద్దని ఆయన మనకు ఆజ్ఞాపించుచున్నాడు!

దేవుడు ఈ ఆజ్ఞను అబ్రాహామునకు ఇచ్చాడు. ఇక్కడ అబ్రాహాము పరదేశములో నివసించుచు, చుట్టు శక్తివంతమైన రాజులను కలిగియుండి, ఎక్కడ ముగిస్తాడో ఎరుగని స్థితిలో ఉండుటను మనము చూస్తాము. అయినప్పటికి అతనికి దేవునియొక్క మొదటి మాట ఏమనగా, భయపడకము!...... యెహోవా వాక్యము అబ్రామునకు దర్శనమందు వచ్చి అబ్రామా, భయపడకుము, నేను నీకు కేడేము, నీ బహుమానము అత్యధికమగునని చెప్పెను. ఆదికాండము 15:1.

ఈ చివరి పద సమూహముల భావము ఏమనగా, నేను మీ చుట్టు గోడగా ఉందును, నిన్ను కాపాడువాడనుగాను నీ కేడెముగాను ఉందును సారాంశమేమనగా, దేవుడు అబ్రాహాముతో, నీవు కష్టములను ఎదుర్కొనబోవుచున్నావు అయితే నేను నిన్ను వాటన్నిటి నుండి కాపాడుదును అని చెబుచున్నాడు. అబ్రాహాము దేవుని మాటలను విశ్వసించి స్పందించాడు... .అతడు యెహోవాను నమ్మెను, ఆయన అది అతనికి నీతిగా ఎంచెను. ఆదికాండము 15 : 6.

ఇదే మాట అబ్రాహాము కుమారుడైన ఇస్సాకునకు వచ్చినది. ఇతడు కూడ తనను ద్వేషించిన, వేధించిన మరియు దేశములో నుండి వెళ్లగొట్టాలని ప్రయత్నించిన ఫిలిష్తీయులచేత చుట్టబడి వ్యతిరేక వాతావరణములో నివసించాడు. నీటికొరకు ఇస్సాకు బావులను త్రవ్విన ప్రతిసారి, ఫిలిష్తీయులు వాటిని పూడ్చివేశారు... ఫిలిష్తీయులు బావులన్నిటిని నిలిపివేసి.... వాటిని మన్నుపోసి పూడ్చివేసిరి. ఆదికాండము 26 : 15.

ఇస్సాకు వెళ్లిన ప్రతిచోట, అదే సమస్యను కలిగియుండెను. అతడు ఒక బావికి ఏశెకు అని కూడ పేరుపెట్టాడు, ఈ పేరుకు అర్థము కలహము. స్పష్టముగా, ఇస్సాకు ఏ విధమైన భావనకు లోనుకాలేదు అయితే అతని జీవితములో కలహము ఉండెను. నా కుటుంబమునకు మరియు నా మందలకు నేను ఏ విధముగా దాహము తీర్చుదును? అని అతడు ఆలోచించి ఉండి ఉంటాడు.

తరువాయి భాగము 6వ పేజిలో

नहेम्याह बाइबल कॉलेज
रेसिडेन्शल कॉलेज, चेन्नई।

ECHO OF HIS CALL 1968-2018 REACHING NATIONS

माध्यम: हिन्दी

Regd. Candidate for Membership ATA NEHEMIAH BIBLE COLLEGE CHENNAI ECHO OF HIS CALL Estd. 1968

सदस्यता के लिए पंजीकृत उम्मीदवार - ATA

सुविख्यात अंतर्राष्ट्रीय मसीही अगुवे तथा पिछले 54 वर्षों से सेवारत वरिष्ठ पासवान

Diploma in Ministry : One year
Diploma in Theology : Two years
Bachelor of Theology : Three years

योग्यता 10 वी या अधिक
जल्दी करें!

Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org
★ ऑनलाइन कक्षाएं उपलब्ध हैं ★

GREAT COMMISSION PARTNERS

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు



భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

From 2023 September 19 To October 18

ECHO OF HIS CALL MINISTRIES
SINCE 1969

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## స్తుతించుట కొరకు విషయాలు

సెప్టెంబర్ 19. మా ప్రతిధ్వనించుపిలుపు పరిచర్యల 55వ వార్షికోత్సవ ఉత్సవములను బట్టి ఆశీర్వదించి-నందుకు

సెప్టెంబర్ 20. మా ముద్రణాయంత్రమునందు 16 భాషలలో మా మాసపత్రికను ముద్రించి, ప్రచురించి మరియు మిషన్ ఫీల్డులకు పంపించుటకు బలపరచు-చున్నందుకు.

సెప్టెంబర్ 21. మా ప్రార్థనా భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు మరియు సువార్త భాగస్వాములు మరియు వారి కుటుంబముల పట్ల ఆయన కనికరమును బట్టి.

సెప్టెంబర్ 22. మా ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యల ఉద్యోగస్థులు మరియు వారి కుటుంబములను రక్షించు-చున్నందుకు.

సెప్టెంబర్ 23. మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ మీడియా పరిచర్య యొక్క 5 నిమిషముల వర్తమానమునకు తగిన సాక్ష్యములతో మమ్ములను ఆశీర్వదించి-నందుకు.

సెప్టెంబర్ 24. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల, నెహెమ్యా బైబిల్ కళాశాల మరియు బైబిల్ కరస్పాండెన్స్ కోర్సులను ఆయన ఆశీర్వదించి-నందుకు.

సెప్టెంబర్ 25. మా ప్రతిధ్వనించుపిలుపు మాసపత్రికలకొరకు సమర్పణ కలిగిన కో- ఆర్డినేటర్లను కనుగొనుటకు మమ్ములను బలపరచినందుకు.

సెప్టెంబర్ 26. మిషన్‌పనివారి నుండి గొప్ప సమర్పణను బట్టి.

సెప్టెంబర్ 27. మా సువార్త ముద్రణాయంత్రము మరియు దాని యొక్క శక్తివంతమైన పనివారు మరియు నిరంతర కార్యములను బట్టి.

సెప్టెంబర్ 28. మా రెసిడెన్షియల్ మరియు సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాల కొరకు నూతన విద్యార్థులను అనుగ్రహించినందుకు.

సెప్టెంబర్ 29. మా బైబిల్ కరస్పాండెన్స్ కోర్సు మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సు యొక్క అభివృద్ధిని బట్టి.

సెప్టెంబర్ 30. మెట్రో నీరు మరియు మా రెసిడెన్షియల్ నెహెమ్యా బైబిల్ కళాశాలకు (వేలచేరి) మురుగు నీరు కనెక్షన్ పొందుకొనుటకు మమ్ములను బలపరచినందుకు.

అక్టోబర్ 01. ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికకు సహకరించు సమర్పణ కలిగిన ఉపసంపాదకులతో మా పరిచర్యను ఆశీర్వదించినందుకు.

అక్టోబర్ 02. మా ప్రధాన సంఘము మరియు శాఖ సంఘముల-యందు మా ఆదివారపు కార్యక్రమములలో దేవుని వాక్యపు శక్తిని బట్టి.

అక్టోబర్ 03. సీనియర్ పాస్టర్ మరియు పలురకములైన పరిచర్యల ద్వార సువార్త ప్రకటించుటపట్ల వారి సమర్పణను బట్టి.

## ప్రార్థించుటకొరకు విషయాలు

అక్టోబర్ 04. భారతదేశములో సువార్త అందని ప్రజలకు సువార్తను అందించు విషయములో మమ్ములను బలపరచు-నట్లు.

అక్టోబర్ 05. మా సీనియర్ పాస్టరైన యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు వారి కుటుంబ సభ్యులు సమస్త కీడులనుండి క్షేమముగా జీవించునట్లు.

అక్టోబర్ 06. మా కార్యాలయ సిబ్బంది మరియు ముద్రణా-యంత్ర సిబ్బంది మరియు వారి మంచి ఆరోగ్యము కొరకు.

అక్టోబర్ 07. మా సాయంకాల మరియు రెసిడెన్షియల్ నెహెమ్యా బైబిల్ కళాశాల విద్యార్థుల యొక్క కాపుదల కొరకు.

అక్టోబర్ 08. ఈ నెలలోని అక్కఱలను దేవుడు తీర్చుట కొరకు.

అక్టోబర్ 09. మా పరిచర్య విస్తరణలు మరియు ప్రపంచ వ్యాప్తముగా సువార్త విస్తరించబడుట కొరకు.

అక్టోబర్ 10. మా సీనియర్ పాస్టర్ తన జీవిత చరిత్రను వ్రాయుటలో విజయము సాధించుటకొరకు.

అక్టోబర్ 11. ప్రపంచమంతట సమాధానము నిలిచియుండుట-కొరకు.

అక్టోబర్ 12. ప్రపంచమంతట ఉన్న దైవసేవకులందరి కాపుదల కొరకు.

అక్టోబర్ 13. మణిపూర్ రాష్ట్రముమీద దేవుడు తన కనికరము మరియు కృపను కుమ్మరించునట్లు మరియు మైతే మరియు కుకి తెగల మధ్య సమాధానముకొరకు.

అక్టోబర్ 14. మా ఇంగ్లీషు ఉపసంపాదకుడైన డాక్టర్. రిచర్డ్ సామ్యేల్ మరియు శ్రీమతి సువార్త, మా మరాఠి ఉపసంపాదకుడైన సహోదరుడు. శశికాంత్ తివారి యొక్క భార్య అను వీరు త్వరగా కోలుకొనుట కొరకు.

అక్టోబర్ 15. ప్రపంచము యొక్క వివిధ భాగాసములో ఆర్థిక మాంద్యము ముగింపునకు వచ్చుట కొరకు.

అక్టోబర్ 16. ప్రపంచ ప్రజలు ప్రకృతి విపత్తులనుండి దైవిక కాపుదలను పొందుటకొరకు.

అక్టోబర్ 17. దైవ భక్తి కలిగిన నాయకులతో దేవుడు దేశమును ఆశీర్వదించుటకొరకు.

అక్టోబర్ 18. దిక్కులేని ప్రజల ఆర్థిక పరిస్థితులు మెరుగవుట కొరకు.

4వ పేజి తరువాయి భాగము

ఫిలిష్తీయులు ఏ సమయములోనైన దోచుకొనగలిగి-నప్పుడు, నేను నా పిల్లలను భయము లేకుండ ఏ విధముగా పెంచగలను? దేవా, ఎందుకు నన్ను ఇక్కడ ఉంచావు? నేను దానిని ఎలా చేయగలను?

ఇటువంటి సందేహ మేఘము ఇస్సాకును ఆవరించినప్పుడు, దేవుడు అబ్రాహామునకు ఇచ్చిన మాటనే ఇతనికి కూడ అనుగ్రహించాడు. ..... నేను నీ తండ్రియైన అబ్రాహాము దేవుడను, నేను నీకు తోడైయున్నాను గనుక భయపడకుము, నా దాసుడైన అబ్రాహామును బట్టి నిన్ను ఆశీర్వదించి నీ సంతానమును విస్తరింపజేసెదనని చెప్పెను. ఆదికాండము 26 : 24.

నేడు, ఇస్సాకువలె, మనము అబ్రాహాము సంతానము. దేవుడు అబ్రాహామునకు మరియు అతని సంతానమునకు వాగ్దానము చేసిన విధముగా మనకును అదే వాగ్దానము చేయును. మీరు క్రీస్తు సంబంధులైతే ఆ పక్షమందు అబ్రాహాము యొక్క సంతానమైయుండి వాగ్దాన ప్రకారము వారసులైయున్నారు. గలతీ.....3 : 29 అబ్రాహామునకు కేడెమైన దేవుని మనము సేవించు-చున్నాము. మరియు ఆయన మనతో బలవంతుడైన దేవునిగా ఉన్నాడు!

మన పరలోకపు తండ్రి మన జీవితములోని ప్రతి అడుగును చూచును. మన క్లిష్టపరిస్థితులు మరియు కష్టములన్నిటి మధ్యలో, ఆయన మరల మరల లేఖనము ద్వారా భయపడవద్దు! అని మనకు ఆజ్ఞాపించుచున్నాడు. మన సమస్యలు మనలను క్రిందికి పడగొడతాయని మరియు నాశనము చేస్తాయని మనము విశ్వసించ-కూడదు- ఏలయనగా దేవుడు మన కేడెము అని మనము విశ్వసించాలి.

ఇశ్రాయేలూ, నీ భాగ్యమెంత గొప్పది యెహోవా రక్షించిన నిన్ను పోలినవాడెవడు? ఆయన నీకు సహాయకరమైన కేడెము నీకు ఔన్నత్యమును కలిగించు ఖడ్గము నీ శత్రువులు నీకు లోబడినట్లుగా వారు వేషము వేయుదురు నీవు వారి ఉన్నతస్థలములను త్రొక్కుదువు. ద్వితియోప..... 33 : 29. నేను నిన్ను మరచిపోయాను అనేది ఒక అబద్ధము! నేను నీపై అధికప్రేమను కలిగి ఉన్నాను మరియు నీ శత్రువులకు వ్యతిరేకముగా నిన్ను నీవే రక్షించుకొనునట్లు నిన్ను విడిచిపెట్టాను అనేది అబద్ధము. అవన్నియు సాతాను యొక్క అబద్ధాలు!

**చుట్టుకొన్న పాపము విషయమై పోరాడుచున్న క్రైస్తవులందరికి నేను సంబోధించాలని కోరుకొనుచున్నాను!**

చుట్టుకొన్న కామము లేక అలవాటు విషయమై మీరు ప్రతిదినము వేదనతో నిద్రలేతురా? ఈ భయంకర విషయము నాలో ఇంకా సజీవముగా ఉన్నది అని ఆలోచిస్తు మీరు యాతనలో నివసించుచున్నారా?

మీ హృదయములో నిలిచియున్న పాపమును గురించి దేవుడు ఎరుగును. మరియు మీరు ఏ విధముగా దానిని ద్వేషించుచున్నారో మరియు దాని గురించి ఎంతగా ఏడ్చారో ఆయన ఎరుగును. ప్రస్తుతము భయపడకుము! అనే మాటను మీరు వినాలని ఆయన కోరుకొనుచున్నాడు! నేను నీ కేడెము, మిమ్మును రక్షించువాడను, మీ దుర్గమును, మీ శత్రువులందరికి వ్యతిరేకముగా మీ పరిశుద్ధ ఖడ్గమై యున్నాను. మిమ్ములను శోధననుండి తప్పించు మార్గమును నేను ఎరుగుదును. మీరు పోరాటము చేయుటకు నేను మీకు నేర్పించెదను!

దావీదు దీనిని ఎరిగినవాడు. అందుకే అతడు ఏ అపాయమునకు భయపడను అని చెప్పగలిగాడు... కీర్తనలు 23 : 4. అతడు భయపడితే సాతాను విజయమును పొందుకుంటాడని అతడు గ్రహించాడు.

ప్రియులారా, మీకు వ్యతిరేకముగా శత్రువు ఆ విధముగా పనిచేయును. మీ పాపము విషయమై మీరు భయపడాలని వాడు కోరుకుంటాడు, మీరు ఎప్పటికి విడుదల పొందరు, ఎప్పటికిని స్వతంత్రులుగా చేయబడరు అని భయపడేటట్లు చేస్తాడు. అయితే బాధపడుచున్న, గాయపడుచున్న పరిశుద్ధులందరికి, భయపడవద్దు! అని దేవుడు చెప్పుచున్నాడు. నేను మీ బాధను చూస్తున్నాను మరియు ఎరుగుదును అని చెప్పుచున్నాడు. మరియు నేను నిన్ను నాశనము చేయుటకు అనుమతించను అని చెప్పుచున్నాడు!

అయితే నేను ఏమి చేయాలి? ప్రభువు యొక్క సమాధానమును మరియు విశ్రాంతిని ఏ విధముగా నేను కలిగియుండగలను? అని మీరు అడుగవచ్చును.

మోషేకు మరియు ఇశ్రాయేలీయులకు దేవుని యొక్క మాటలో జవాబు కనుగొనబడినది. వారికి ముందు ఎఱ్ఱసముద్రము, వారి వెనుక శత్రువులు ఉన్నప్పుడు, వారు ముందుకు లేక వెనుకకు వెళ్లుటకు స్థలము లేకుండ ఉండెను. దేవుడు వారికి ఈ విధముగా ఆజ్ఞాపించాడు.....అందుకు మోషే భయపడకుడి, యెహోవా మీకు నేడు కలుగజేయు రక్షణను మీరు ఊరక నిలిచుండి చూడుడి, మీరు నేడు చూచిన ఐగుప్తీయులను ఇకమీదట మరి ఎన్నడును చూడరు. యెహోవా మీ పక్షమున యుద్ధము చేయును, మీరు ఊరకయే ఉండవలెనని ప్రజలతో చెప్పెను. నిర్గమ..... 14 : 13-14.

ఈ చివరి పద సముదాయమైన ఊరకయే ఉండవలెను అను మాటల అర్థమేమి? దాని అర్థము ఎంతమాత్రము చింతించవద్దు, ప్రతిదానిని గుర్తించడానికి ప్రయత్నము చేయవలసిన అవసరము లేదు- బదులుగా మీకు మార్గమును కలుగజేయుటకు దేవునియందు విశ్వాసముంచుము. ఆయన ఇశ్రాయేలీయులకు మార్గమును చూపినట్లుగ, మనకును ముందుకు వెళ్లుమని ఆయన తన మాటల ద్వారా సూచిస్తున్నాడు. నిర్గమ..... 14 : 15.

యెహోషువా కూడ ఇబ్బందిని కలుగజేయు శత్రువులను ఎదుర్కొన్నాడు. అతడు మరియు అతని సైన్యము గిబ్యోనుకు రాత్రంతయు నడిచి ముందుకు పోవలసియుండెను. అక్కడ వారు ఒక్కటిగా కలసిన ఐదుమంది రాజులతో కూడిన భారీ మిలిటరీ సైన్యమును ఎదుర్కొన్నారు. యెహోషువా యుద్ధరంగమును చూచినప్పుడు, లోయ బలమైన రథములతో నిండియుండుటను మరియు చక్కగా శిక్షణపొందిన కాల్బలమును చూశాడు.


## నెహెమ్యా బైబిల్ రెసిడెన్షియల్ కళాశాల, చెన్నై.

Chepauk & Santhoshapuram, Chennai.

ECHO OF HIS CALL 1968-2018
REACHING NATIONS

**మీడియమ్: తమిళ్**

ATA
Regd. Candidate for Membership
NEHEMIAH BIBLE COLLEGE
CHENNAI
ECHO OF HIS CALL ★ Estd.: 1969

సభ్యత్వముకొరకు రిజిస్టర్ చేసుకొన్న క్యాండిడేట్ ఏసియా థియాలజికల్ అసోసియేషన్ (ATA)
గడచిన 54 సంవత్సరములనుండి సీనియర్ పాస్టర్లు మరియు
అంతర్జాతీయ క్రైస్తవ నాయకులచేత గుర్తించబడినది

Diploma in Ministry : One year
Diploma in Theology : Two years
Bachelor of Theology : Three years

**అర్హత: 10వ తరగతి మరియు దానిపైన**
**అడ్మిషన్‌కొరకు త్వరపడండి!**

**Contact : The Chairman, Nehemiah Bible College.**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, BELLS ROAD, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

అయినప్పటికి అతనికి కలిగినవారందరు అలసిపోయిన నైపుణ్యము లేని మనుష్యులు.

ఆ క్షణములో, నిరాశ అను మేఘము యెహోషువా మీద ఆవరించియుండేది. అతడు సర్వసాధారణముగా ఈ విధముగా ఆలోచించి-యుంటాడు, ప్రభువా, మేము కేవలము ఇక్కడ మాత్రమే ఉన్నాము- ఇప్పుడు మేము ఈ బలమైన శత్రువుతో యుద్ధము చేయాలి. దయచేసి, మేము ఏమి చేయాలో చెప్పుము? అని చెప్పాడు.

లేఖనము చెప్పునదేమనగా. ......అప్పుడు యెహోవా వారికి భయపడకుము, నీ చేతికి వారిని అప్పగించియున్నాను. వారిలో ఎవడును నీ యెదుట నిలువడని యెహోషువతో సెలవియ్యగా. యెహోషువ 10 : 8.

యెహోషువా యుద్ధములోనికి వెళ్లక-మునుపే దేవుడు విజయమును ప్రకటించియున్నాడు. విజయము అప్పటికే చేకూరినది! యుద్ధము తరువాత ఈ శత్రు సైనికులలో ఒక్కరు కూడ నిలిచియుండరు. ఇప్పుడు, నేను నీకు విజయమును వాగ్దానము చేశానని! ఎరిగి వెళ్లి యుద్ధము చేయుము అని ఆయన చెప్పాడు.

అదే సిలువయొక్క వర్తమానము! విజయము మనకొరకు అప్పటికే సాధించబడినది. మనము ఎటువంటి సంక్షోభము ఎదుర్కొనుచు ఉన్నప్పటికి, మనయెదుట శక్తివంతమైన కష్టములు ఉంచబడినప్పటికి, మన విజయము నిశ్చయము చేయబడినది. ....అయినను మనలను ప్రేమించినవాని ద్వారా మనము వీటన్నిటిలో అత్యధిక విజయము పొందుచున్నాము. రోమా....8 : 37.

దీని అర్థము మనము ఏ పని చేయవలసిన అవసరములేదనా-మనము నిలిచి దేవుడు తన దూతను పంపి మన శత్రువులందరిని చంపాలని వేచిచూడడమా? కాదు- ఎప్పటికి కాదు! దేవుడు మన విజయమును ప్రకటించినప్పటికి, ఆయన మనకొరకు మనము చేయవలసినదానిని చేయడు. ఇవన్నియునుగాక విశ్వాసమను డాలు పట్టుకొనుడి, దానితో మీరు దుష్టుని అగ్ని బాణములన్నిటిని ఆర్పుటకు శక్తిమంతులవుదురు. మరియు రక్షణయను శిరస్త్రాణమును, దేవుని వాక్యమను ఆత్మ ఖడ్గమును ధరించుకొనుడి. ఎఫెసీ....6 : 16,17.

మనము ఇంకను శత్రువుతో పోరాడుటకు ఖడ్గమును తీసుకొనవలసినవారమై యున్నాము. వ్యత్యాసము ఏమనగా, మనలను బలపరుస్తాడు అని దేవుడు వాగ్దానము చేశాడు అని విశ్వసించి మనము దానిని చేయాలి. ... మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా మనకు జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము కలుగును గాక. 1 కొరింథీ....15:57

మన విశ్వాసమునకు పరిశుద్ధాత్ముడు స్పందిస్తాడు. మనము ఆయనకు మొఱ్ఱపెట్టినప్పుడు, ఆయన మనమీదికి అసాధారణమైన శక్తితో వచ్చి శారీరక క్రియలను చంపివేస్తాడు. మన భాగము విశ్వాసము మరియు మనకు వ్యతిరేకముగా వచ్చుచున్న చెడు శక్తిని దేవుని ఆత్మ ఎదిరించును అనే విశ్వాసముతో మనము ముందుకు నడుచుకొంటు వెళ్లాలి.

**2. దేవుడు ఏ విధముగా గతములో మన శత్రువులందరిని ఓడించాడో మనము జ్ఞాపకము చేసుకోవాలని ఆయన మనకు ఆజ్ఞాపించుచున్నాడు!!**

మోషే ఇశ్రాయేలీయులకు సూచించాడు, నీ దేవుడైన యెహోవా ఫరోకును ఐగుప్తుదేశమంతటికిని చేసినదానిని, అనగా నీ దేవుడైన యెహోవా నిన్ను రప్పించినప్పుడు నీ కన్నులు చూచిన ఆ గొప్ప శోధనలను సూచకక్రియలను మహత్కార్యములను బాహుబలమును, చాచిన చేతిని బాగుగ జ్ఞాపకము చేసికొనుము. నీకు భయము పుట్టించుచున్న ఆ జనులందరికి నీ దేవుడైన యెహోవా ఆలాగే చేయును. ద్వితియోప....7 : 18-19.

ఎంతటి శక్తివంతమైన వర్తమానము! మోషే ఇశ్రాయేలీయులకు జ్ఞాపకము చేయుచున్నాడు, ఎటువంటి శత్రువులను నీవు ఎదుర్కొన్నప్పటికి, వారందరిమీద దేవుడు నీకు విజయమును వాగ్దానము చేశాడు. ఆయన మీ పితరులను ఫరోనుండి విడిపించాడు, మరియు ఆయన నేడు మీకు కూడ దానినే చేయును!

...... నీవు ఐగుప్తుదేశములోనుండి వచ్చిన దినమును నీ జీవితములన్నిటిలో జ్ఞాపకము చేసుకొనుము. ద్వితియోప..... 16 : 3 ...... నీవు ఐగుప్తులో దాసుడవై యుండిన సంగతిని జ్ఞాపకముచేసికొనుము.... ద్వితియోప....16 : 12.

మోషే ప్రజలకు ఎలుగెత్తి చెప్పినదేమనగా, గతమును జ్ఞాపకము చేసుకొనుము! ఇప్పుడు అరణ్యములో మీరు కష్టమును కలిగియున్నారని మీరు ఆలోచిస్తే, ఐగుప్తులో మీరు ఎదుర్కొనిన భయభీతు-లన్నిటిని గూర్చి ఆలోచించుము. మీరు దాసులుగా ఉండినప్పుడు ఏ విధముగా ఉన్నారో దానిని మరచిపోవద్దు. మిమ్మలను విడిపించుటకు ప్రతిదానిని దేవుడు చేశాడని జ్ఞాపకము చేసుకొనుము-దానినంతటినుండి నిన్ను రక్షించి మరియు ప్రత్యేకపరచుటకు!

భయముతో నిండియున్న ప్రజలతో యెషయా ప్రవక్తకూడ దేవుని మాటలను మాట్లాడాడు. దేవుడు వారిని మరచిపోయాడని వారు నమ్మిక కలిగియున్న సమయములో ఇది చోటుచేసుకున్నది. వారి శత్రువులు వారిని ఏమి చేస్తారో అనే భయముతో వారు ఉండిపోయారు. అయితే యెషయా వారికి నిశ్చయతను అనుగ్రహించాడు.

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

**మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.**

## పన్ను మినహాయింపు

**పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విద్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. "ECHO OF HIS CALL EDUCATIONAL TRUST" అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.**

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి

# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

## పొడవాటి గడ్డముతో అందమైన మనుష్యుడు!

నా బాడుగ ఇంటిలో ఎక్కువ స్థలమును నేను చెన్నైలో ఉన్న మా మొదటి సంఘముకొరకు కేటాయించాను, ఇది అక్బర్ సాహిబ్ అని పిలువబడిన వీధిలో ఉంటుంది. ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన సువార్తను ఇష్టపడని ముస్లిం సహోదరులే మా ఇరుగు పొరుగువారందరు. అయితే దేవుడు ఆ ప్రాంతములోనే తన పనిని చేయుటకు నన్ను నడిపించాడు!

వ్యక్తిగత సువార్త మరియు నా ఇతర సువార్త కార్యక్రమములతో కలసి, నేను సంఘ కార్యక్రమములను ప్రతి ఆదివారము ఉదయము 9 గంటలకు ప్రారంభించాను. కార్యక్రమములో, నేను పాటలు పాడు అలవాటును కలిగి మరియు ప్రభువును నా సంగీత సాధనమైన అక్కోర్డియన్‌ను ఉపయోగిస్తు ప్రభువును ఆరాధించేవాడిని. దీనిని నాయెదుట చాలా మంది ప్రజలు గుమిగూడియున్నారని భావించి చేసేవాడిని. ఆ ప్రాంత ప్రజలు అదే విధముగా సాధారణ ప్రజలు శబ్ధ విషయమై సంతోషముగా లేకుండిరి. కాబట్టి మొదటి కొన్ని సంవత్సరములలో ప్రజలు చాలా తక్కువగా ఉండిరి.

1984వ సంవత్సర కాలమున ఒక ప్రత్యేక ఆదివారపు ఉదయకాలమున, సంఘ కార్యక్రమమునకు నేను సర్వమును సిద్ధము చేశాను మరియు కార్యక్రమమును ప్రారంభించుటకు అన్ని సిద్ధపాట్లను చేసియుంటిని. నేను ఎంతో తీవ్రతతో ప్రార్థించి కొంతమందినైనా తీసుకొని రమ్మని ప్రభువుపైన వేచియుంటిని. ఆ ప్రత్యేక దినమున ఎవరు రాకపోవడము ద్వారా, నా ఆత్మయందు బాధపడి మరియు శారీరకముగా అలసిపోయియుంటిని. కాబట్టి నేను నా ఇంటిలోని మరొక గదికి వెళ్లి విరిగిన హృదయముతో పడుకొనియుంటిని.

## యెహోవా దూత అతనికి కనబడి పరాక్రమముగల బలాఢ్యుడా, యెహోవా నీకు తోడై యున్నాడని అతనితో అనగా! న్యాయాధిపతులు 6 : 12

## HANDSOME MAN WITH LONG BEARD!

ఆ సమయములో, నేను దర్శనమును కలిగియుంటిని. పొడవాటి గడ్డముతో అందమైన వృద్ధుడు ప్రధాన ద్వారము ద్వార సంఘ హాల్‌లోనికి ప్రవేశించాడు. అనేకులు అతనిని అనుసరించారు. అయితే వారి ముఖములు స్పష్టముగా కనిపించలేదు. అతడు, ఇతర ప్రజలతో కలసి, విద్యుత్ దీపాలను మరియు ఫ్యాన్స్‌ల కొరకు స్విచ్ ఆన్ చేసి మోకరించి ప్రార్థించుటకు మరియు జీవముగల దేవుని ఆరాధించుటకు ప్రారంభించారు. శబ్ధము ఎక్కువగా వస్తున్న కారణముచేత, నేను పడుకోలేకపోయాను. కాబట్టి నేను లేచి ఎంతో భయముతో మరియు గౌరవముతో గదిలోనికి ప్రవేశించాను. అయితే అక్కడ ఎవరు లేరు. ఆ మనుష్యుడు మరియు ప్రజలు ఆ గదిలో అకస్మాత్తుగా అదృశ్యమయ్యారు.

కొన్ని నిమిషముల తరువాత, దేవుని సేవకుడైన రెవరెండ్. డాక్టర్. బెవిన్ లారెన్స్ మరియు అతని భార్య శ్రీమతి సెరెనా బెవిన్ నూతన బిడ్డతో సంఘ గదిలోనికి ప్రవేశించారు. ఆ సంఘమును దర్శించమని ప్రభువుచేత ప్రేరేపించబడి వారు ఆ దినమున అక్కడికి వచ్చారు. మరల కొన్ని నిమిషముల తరువాత మరి కొంతమంది నూతన ప్రజలు కూడ వచ్చారు మరియు కార్యక్రమమునకు హాజరయ్యారు అప్పటినుండి దేవుడు మా సంఘమును అంతకంతకు ఆశీర్వదించాడు.

మన దేవుడు అన్ని సమయాలలో మంచివాడు. ఆయన ఎవరి జీవితములోనైనా ఆశ్చర్యకార్యములను చేయగలడు, ఏ విధముగానైనను మరియు ఏ సమయములోనైనను. నేడు మీ జీవితములో కూడ దేవుడు జోక్యము చేసుకొనులాగున మీరు కూడ ఆయనయందు విశ్వాసముంచుము.

*******

....చనిపోవు నరునికి తృణమాత్రుడగు నరునికి ఎందుకు భయపడుదువు? బాధపెట్టువాడు నాశనము చేయుటకు సిద్ధపడునప్పుడు వాని క్రోధమునుబట్టి నిత్యము భయపడుచు, ఆకాశములను వ్యాపింపజేసి భూమి పునాదులను వేసిన యెహోవాను నీ సృష్టికర్తయైన యెహోవాను మరచుదువా? బాధపెట్టువాని క్రోధము ఏమాయెను? యెషయా 51 : 12,13.

దేవుడు ప్రవక్త ద్వారా చెప్పాడు, మీరు భయపడుటకు కారణము ఏమనగా నేను ఎవరో నీవు మరచిపోయావు. మిమ్ములను విడిపించుటకు నాకు సామర్థ్యము మరియు బలము ఉన్న విషయము మీద మీరు మనస్సు పెట్టకుండ మీరు కేవలము మీ సమస్యలను మాత్రమే చూస్తున్నారు. మీ జీవితముమీద నా చేయి ఉన్నది అన్న విషయమును మీరు మరచిపోయారు!

మీ జీవితములో దేవుని ఆశ్చర్యకార్యములను జ్ఞాపకము చేసుకొనుటలో మీరు ఇబ్బందిని కలిగియుండవచ్చును. నా జీవితము కఠినమైన ఒక పొడవాటి పీడకలగా ఉన్నదని మీరు ఆలోచిస్తు ఉండవచ్చును. నేను దానిలో ఎక్కువగా సంతోషించ-లేకపోవుచున్నాను. దేవుని ఆశ్చర్యకార్య-ములను నేను అనుభవించనప్పుడు, నేను ఏ విధముగా జ్ఞాపకము చేసుకొనగలను?

మన అనుభవములు విశ్వాసమునకు స్ఫూర్తిని ఇస్తాయని మీరు ఖచ్చితముగా అర్థము చేసుకోవాలి. అయితే అవి మన విశ్వాసము యొక్క పునాదికొరకు ఉద్దేశించబడలేదు. అందుకే దేవుని మాట ఎల్లప్పుడు మనలను యేసుక్రీస్తు ఏమి చేశాడో దానివైపునకు నడిపిస్తుంది. మనకొరకు సిలువమీద ఆయన విజయమును మనము జ్ఞాపకము చేసుకోవాలి మరియు దానిని విశ్వాసముతో హత్తుకోవాలి. ఆయన మాత్రమే విజయము మనము పొందునట్లు తన ఆత్మచేత బలపరచగలడు.

**నేను నా తండ్రియొద్దకు తిరిగి వెళ్లుచున్నాను అయితే మిమ్ములను అనాథలనుగా విడువను అని యేసుక్రీస్తు చెప్పాడు.**

.....నన్ను పంపినవాని యొద్దకు వెళ్లుచున్నానని యేసుక్రీస్తు తన శిష్యులతో చెప్పాడు. యోహాను 16 : 5, .....మిమ్ములను అనాథలనుగా విడువను.... యోహాను 14 : 18. అనాథలు అనే మాటకు గ్రీకు అర్థమేమనగా, శోకములో మునిగిన, తండ్రిలేని.

కొన్ని సమయాలలో శిష్యులవలె మీరు ఒంటరివారని మరియు దేవుడు మీకొరకు ఏ పనిచేయడము లేదు అని భావించవచ్చును. మీరు ఆయన మిమ్మును లక్ష్యము చేయుచున్నాడు అను దానికి ఎటువంటి ఆధారమును చూడలేకపోవచ్చును. మరియు దేవుని యొక్క ఆత్మ కొంతకాలము మిమ్ములను విడిచిపెట్టిదని సాతాను మీతో అబద్ధములు చెప్పును మరియు ఆయన మిమ్ములను మీ వృద్ధాప్య దశలో విడిచిపెట్టును అని కూడ చెప్పును.

అయితే మీరు మరచిపోలేనటువంటి అసాధ్యమైన ఆశ్చర్యకార్యము ఒకటి ఉన్నది. అదేమనగా నేను మిమ్ములను అనాథలనుగా విడువను! నేను మీ కొరకు విలువను చెల్లించాను!! మీరు నా వారు!!! అను వాగ్దానమును ఆయన తన అనుచరులందరికి అనుగ్రహించాడు.

మీరు ఏ స్థితి ద్వారా వెళ్లుచున్నప్పటికి, మీ పరలోకపు తండ్రి మిమ్ములను ఒక్కసారి కూడ విడిచిపెట్టలేదు మరియు ఆయన ఎప్పటికిని విడిచిపెట్టడు అటువంటి ఆలోచనయే మీ పట్ల ఆయనకు లేదు. ఆయన యొక్క విడదీయలేని మరియు నిత్య వాగ్దానమును వినుము.

....సీయోను యెహోవా నన్ను విడిచిపెట్టి-యున్నాడు ప్రభువు నన్ను మరచియున్నాడని అనుకొనుచున్నది. స్త్రీ తన గర్భమున పుట్టిన బిడ్డను కరుణింపకుండ తన చంటిపిల్లను మరచునా? వారైన మరచుదురు గాని నేను నిన్ను మరువను. చూడుము నా యరచేతులమీదనే నిన్ను చెక్కియున్నాను నీ ప్రాకారములు నిత్యము నాయెదుట నున్నవి. యెషయా 49 : 14-16.

ఈ వాక్యభాగము మనకు తెలియజేయునదే-మనగా, మీ కాపుదల విషయమైన ఆలోచన ఎల్లప్పుడు నా కన్నుల యెదుటనే ఉన్నది! మీ చుట్టు అసాధారణమై రక్షణ గోడలను ఉంచువిషయములో నేను లక్ష్యపెట్టని ఒక క్షణము కూడ లేదు!! నా కాపుదల అంచు ఎల్లప్పుడు అక్కడ ఉన్నది.

నేను కొంత మంది తల్లులను ఎరుగుదును- పాస్టర్ల భార్యలతో కూడ- వీరు వారి పిల్లలను మరచిపోయారు. కొన్ని వారాల క్రితము పాస్టర్‌గారు మాకు ఈ విధముగా వ్రాశాడు. నేను 25 సంవత్సరముల క్రిందట వివాహము చేసుకొన్నాను, అయితే నా భార్య ఇటీవలే నన్ను తనకు ఇంటర్‌నెట్ ద్వార పరిచయమైన ఒక వ్యక్తికొరకు విడిచిపెట్టినది. ఆమె నన్ను మరియు నా పిల్లలను విడిచి వెళ్లిపోయినది. నేను ఇంకను ఆమెను ప్రేమించుచున్నాను, అయితే ఆమె ఆ విధముగా చేయడము లేదు. నేను ప్రస్తుతము ఎంతో బాధగా ఉన్నాను. నేను నిద్రపోలేను. నేను ఏమి చేయాలో నాకు అర్థము కావడము లేదు.

దేవుడు ఈ మనుష్యుడికి జవాబును ఇచ్చుచున్నాడు, మీ ప్రియమైన భార్య మిమ్ములను విడిచిపెట్టినప్పటికి- నేను మిమ్ములను విడువను. మీ చుట్టు ఉన్న నా గోడలు ఎల్లప్పుడు మీకు క్షేమమును కలుగజేయును!

మా పరిచర్య అనేక ఉత్తరములను స్త్రీలనుండి అనగా దశాబ్ధముల తరబడి మత్తు పదార్థములకు బానిసలైన భర్తలతో కాపురము చేయుచున్న స్త్రీలనుండి పొందుకొనుచున్నది. నేను వారి నిరాశను గురించి చదువుచున్నప్పుడు, నేను అడుగుదును, ప్రభువా, ఎందుకు ఈ నమ్మదగిన స్త్రీలు నిరీక్షణ అనే ఎటువంటి సూచనలేకుండ దీర్ఘ కాలము బాధను అనుభవించాలి? నా భార్య తీవ్రమైన శారీరక బాధద్వార ఎందుకు వెళ్లాలో నాకు ఎప్పటికిని అర్థముకావడములేదు, ఆమెకు 28 ఆపరేషన్లు చేయబడ్డాయి, వాటిలో ఆరు క్యాన్సర్ కొరకు- భయంకరమైన నొప్పితో 40 సంవత్సరములకు పైన. ఏ పరిచారకుడు లేక వేదాంతి నా భార్య నిరంతరము ఈ విధముగా ఎందుకు బాధను అనుభవించాలో నాకు వివరించలేకుండ ఉన్నారు.

అవును, మనలో ఎవరు ఇటువంటి పరిస్థితుల ద్వార వెళ్లుచున్నారో లేక ఎంతకాలము మనము దానిని సహించాలో అది ప్రాముఖ్యమైన విషయము కాదు. అన్నిటికి మించి ఒకటి మాత్రము సత్యము.

**వీటన్నిటిలో మనలను కాపాడుటకు దేవుని కృప మనకు చాలును!**

అపొస్తలుడైన పౌలు దేవునికి ఈ విధముగా మొఱ్ఱపెట్టాడు, ప్రభువా, నా శరీరములో ఉన్న ముల్లును తీసివేయుము! అయితే ప్రభువు అతనికి.... నా కృప నీకు చాలును అని ఉత్తరము ఇచ్చాడు...... 2 కొరింథీ...12 : 9. దేవుడు తన సేవకుడైన పౌలుకు ఈ విధముగా చెప్పాడు, నీవు ఈ ముల్లుతోనే జీవించాలి. అయితే నీ నొప్పిని అనుభవించుచున్నప్పుడు, నీకు కావలసిన కృపను నేను అనుగ్రహిస్తాను. నేను ముగింపులేని సహాయమును మీ కొరకు కలిగియున్నాను!

మన పరిస్థితులకు ఆయనకు తీసుకొనివచ్చే ప్రతి విడుదల కంటే ఆయన కృప బలమైనది అన్న విషయమును మనము తెలుసుకోవాలి అని దేవుడు కోరుకొనుచున్నాడు. ఎందుకు? ఆయన కృప ఆయన ఏమైయున్నాడో అన్న పూర్తి సమాచారమును కలిగియున్నది! దేవుని కృపను యేసుక్రీస్తు పూర్తిగా ప్రత్యక్షపరచాడు- సమస్త పరిశుద్ధతయందు, ఇంకను సున్నితమైన మరియు కనికరముగల హృదయముతో.

మన పరలోకపు తండ్రి మనము పడుచున్న ప్రతి బాధను చూస్తాడు మరియు ఆయన ఈ ఆశ్చర్యకరమైన వాగ్దానములు మనకు చేస్తున్నాడు.

....యెహోవాయే నీతిమంతులకు రక్షణాధారము బాధ కలుగునప్పుడు ఆయనే వారికి ఆశ్రయదుర్గము. కీర్తనలు 37 : 39.

.... నిన్ను ఏమాత్రమును విడువను, నిన్ను ఎన్నడును ఎడబాయను అని ఆయనయే చెప్పెను గదా. కాబట్టి ప్రభువు నాకు సహాయుడు, నేను భయపడను, నరమాత్రుడు నాకేమి చేయగలడు? అని మంచి ధైర్యముతో చెప్పగలవారమై యున్నాము. హెబ్రీ... 13 : 5-6.

..... నీకు తోడైయున్నాను భయపడకుము నేను నీ దేవుడనై యున్నాను దిగులుపడకుము నేను నిన్ను బలపరతును నీకు సహాయము చేయువాడను నేనే నీతియను నా దక్షిణహస్తముతో నిన్ను ఆదుకొందును.

నీమీద కోపపడినవారందరు సిగ్గుపడి విస్మయమొందెదరు నీతో వాదించువారు మాయమై నశించిపోవుదురు. నీతో కలహించువారిని నీవు వెదకుదువు గాని వారిని కనుగొనలేకపోవుదువు నీతో యుద్ధము చేయువారు మాయమై పోవుదురు అభావులగుదురు. నీ దేవుడైన యెహోవానగు నేను భయపడకుము నేను నీకు సహాయము చేసెదనని చెప్పుచు నీ కుడిచేతిని పట్టుకొనుచున్నాను.

దీన దరిద్రులు నీళ్లు వెదకుచున్నారు, నీళ్లు దొరకక వారి నాలుక దప్పిచేత ఎండిపోవుచున్నది, యెహోవా అను నేను వారికి ఉత్తరమిచ్చెదను ఇశ్రాయేలు దేవుడనైన నేను వారిని విడనాడను. యెషయా 41 : 10-13,17.

ఏ పరిస్థితియైన, సంక్షోభమైన లేక విపత్తుయైన మీరు వీటన్నిటిని యేసుక్రీస్తుయొక్క కృపచేత అధిగమించగలరు. మీ మార్గములో ఏమి సంభవించినను, ఆయన చాలినంత తన కృపను కలిగియున్నాడు మరియు పరిశుద్ధాత్మ ఆదరణను మీకు అనుగ్రహించగలడు!

దేవుడు తగిన సమయమందు మిమ్మును హెచ్చించునట్లు ఆయన బలిష్ఠమైన చేతిక్రింద దీనమనస్కులై యుండుడి. 1 పేతురు 5 : 6.

కాబట్టి మీ ధైర్యమును విడిచిపెట్టకుడి, దానికి ప్రతిఫలముగా గొప్ప బహుమానము కలుగును. హెబ్రీ....10 : 35.

*******

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/21-23 WPP.No.TN/PMG(CCR)/WPP-217/21-23

## Echo of His Call

**యూట్యూబ్**

దయచేసి సబ్‌స్క్రైబ్ చేయుము

మీకు సమయము దొరికినప్పుడు మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ చానల్‌ను చూచి సబ్‌స్క్రైబ్ చేయుము.

కృతజ్ఞతలు

- సంపాదకుడు.

## OUR BANK DETAILS:

### 1. Bank : State Bank of India

Branch : Triplicane, Chennai-5
Name : S. Sam Selva Raj
A/C No. : 1023 2934 679
IFSC : SBIN 00 00 249
SWIFT CODE : SBI NIN BB 455

### 2. Bank : ICICI Bank

Branch : Anna Salai, Chennai-6
Name : Echo of His Call
A/C No. : 6038 0502 2319
IFSC : ICIC 000 6038

### 3. Bank : State Bank of India

(This Account is for Tax Exemption for Indians only )

Branch : Triplicane, Chennai-5
Name : Echo of His Call Educational Trust
A/C No. : 1023 2923 805
IFSC : SBIN 00 00 249

Google Pay: 98410 71858
PayPal : SAM SELVA RAJ

*****

E.mail : sam@echoofhiscall.org

## ప్రతిధ్వనించు పిలుపు

16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-   జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/21-23
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/21-23
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS / 1 Patrika Channel"
on 6th SEPTEMBER, 2023
If un-delivered please return to:
ECHO OF HIS CALL (TELUGU)
P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

*JESUS LOVES YOU!*

To

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers,** New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**